PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 181 | 07 బుధవారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## రాజంపేటలో టీడీపీ పొలిటికల్
# పవర్ షో..!

- ముున్సిపల్ ఎన్నికల వేళ వైసీపీకి గట్టి షాక్
- కౌన్సిలర్లతో పాటు 50 మంది నాయకులు, కార్యకర్తలు టీడీపీ గూటికి
- పల్లా శ్రీనివాస్ సమక్షంలో చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో భారీ చేరికలు
- మున్సిపల్ బరిలో టీడీపీ దూకుడు..
- మారుతున్న రాజంపేట రాజకీయ సమీకరణాలు
- వైసీపీ నుంచి వలసలు..
- టీడీపీ శిబిరంలో కొత్త జోష్
- రాబోయే ఎన్నికలే లక్ష్యంగా చమర్తి జగన్మోహన్ రాజు వ్యూహాత్మక అడుగులు
- రాజంపేట మున్సిపాలిటీలో పసుపు జెండా ఎగరేయడమే లక్ష్యం







**రాజంపేట(ప్రజా సీమ)**

మున్సిపల్ ఎన్నికల ముంగిట రాజంపేట రాజకీయాల్లో టీడీపీ తన దూకుడు పెంచింది. వైసీపీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడంతో స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో, రాజంపేట టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన కౌన్సిలర్లతో పాటు సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు టీడీపీ కండువాలు కప్పుకున్నారు.

**ఎన్నికల ముందు టీడీపీకి బూస్ట్!**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జరిగిన ఈ చేరికలు టీడీపీకి రాజకీయంగా మరింత ఊపునిచ్చాయి. స్థానికంగా ప్రభావం ఉన్న నాయకులు, కార్యకర్తలు టీడీపీ వైపు రావడం ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

**వైసీపీ నుంచి వలసలు.. టీడీపీలో కొత్త జోష్!,,,**

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతోనే టీడీపీలో చేరుతున్నామని చేరికైన నాయకులు తెలిపారు. రాజంపేట అభివృద్ధి కోసం చమర్తి జగన్మోహన్ రాజు నాయకత్వంలో పనిచేస్తామని స్పష్టం చేశారు.

**మున్సిపల్ గద్దెపై టీడీపీ గురి!,,,**

రాబోయే రాజంపేట మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదులుతున్నాయి. తాజా చేరికలతో మున్సిపల్ పరిధిలో పార్టీ బలం మరింత పెరిగిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. తాజా చేరికలు ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో రాజంపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయాలు మరింత వేడెక్కె పరిస్థితి కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి దొంతం శివ ప్రసాద్, గుగ్గిళ్ల చంద్రమౌళి, షామీర్ భాషతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్, ఇట్స్ డన్, బ్రో
# రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: చీఫ్ ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ తన విధుల నుంచి తప్పుకోవాలని ఇవాళ విపక్షాలు ర్యాలీ నిర్వహించాయి. పార్లమెంట్ నుంచి నిర్వాచన్ భవన్ వరకు ర్యాలీ చేపట్టాయి. అయితే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓ ప్లకార్డు పట్టుకుని ర్యాలీ తీశారు. జ్ఞానేశ్.. ఇట్స్ డన్.. బ్రో.. టైం టు రిజైన్ అంటూ రాసిన ప్లకార్డును ఆయన పట్టుకున్నారు. వోట్ చోర్.. గద్దీ చోడ్ అన్న ప్లకార్డును కూడా కాంగ్రెస్ నేతలు పట్టుకుని ర్యాఈ తీశారు. మార్చింగ్ చేసిన కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్‌కు చేరుకున్నారు. విపక్ష నేత రాహుల్ గాంధీ, అభిషేక్ బెనర్జీలు ఓ దశలో పోలీసు బ్యారికేడ్లను ఎక్కారు. ఓ బ్యారికేడ్‌పై నిలబడి రాహుల్ గాంధీ జాతీయ జెండాను ఊపారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇండియా కూటమి నేతలు అఖిలేశ్ యాదవ్, డెరిక్ ఒబ్రెయిన్, అభిషేక్ బెనర్జీలను పోలీసులు అరెస్టు చేశారు. ఈసీ ఆఫీసు వద్ద కూటమి నేతలు కొందరు ధర్నాకు దిగారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..
## రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు..

మిగతా 2లో



## సుధాకర్ మృతదేహాన్ని చూసేందుకు వెళ్లకుండా అడ్డగింత..
# పోలీసుల తీరుపై వేముల ఆగ్రహం

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యక టీ స్టాల్ నిర్వాహకుడు సుధు వెళ్లకుంత్‌రెడూడా వెళ్లనివ్వరా? కనీసం చివరి చూపు చూసి నివాళులర్పించే అవకాశం కూడా లేదా?" అని ప్రశ్నించారు. పోలాస సుధాకర్ .

## హోర్ముజ్ జలసంధి వద్ద నౌకపై దాడి..
## 11 మంది
# భారతీయులకు గాయాలు

హోర్ముజ్ జలసంధి వద్ద ఒక నౌకపై జరిగిన దాడిలో 11 మంది భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఒమన్ తీరంలో మంగళవారం ఈ ఘటన జరిగినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. హోర్ముజ్ జలసంధి వద్ద, ఒమన్ తీరంలో పనామాకు చెందిన ఎంటీ ఆన్ పీస్ అనే వానిజ్య నౌకపై గుర్తు తెలియని వస్తువుతో దాడి జరిగింది. ఈ దాడిలో నౌకలో ఉన్న 12 మంది సిబ్బంది గాయపడ్డారు. వీరిలో 11 మంది భారతీయులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నౌకలో 19 మంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులు. ఈ ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఒమన్ అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. నౌక వద్దకు చేరుకుని గాయపడిన వారిని రక్షించారు.



# కలియుగ కల్పవల్లి బోయకొండ గంగమ్మ తల్లి...

- భక్తుల కొంగుబంగారం
- ఈనెల 12 నుంచి బోయకొండలో గంగమ్మ తల్లి ఉత్సవాల సందడి
- భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారిని దర్శించుకునేందుకు తరలిరానున్న భక్తజనం
- ఆధ్యాత్మిక శోభతో కళకళలాడనున్న బోయకొండ

**ఏపీ బ్యూరో (ప్రజా సీమ)**

చుట్టూ కొండలు కొండల నడుమ కొలువైన అమ్మవారు, భక్తుల విశ్వాసానికి ప్రతిరూపంగా వెలసిన బోయకొండ గంగమ్మ తల్లి సన్నిధి మరోసారి ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని బోయకొండలో కొలువైన గంగమ్మ తల్లి ఉత్సవాలు ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో మురిసిపోనున్నాయి. భక్తుల పాలిట కలియుగ కల్పవల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా గంగమ్మను భక్తులు కొలుస్తారు. అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు బోయకొండకు తరలివస్తుంటారు. అమ్మవారి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుని, తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

**కొండపై కొలువైన తల్లి.. భక్తుల గుండెల్లో కొలువైన అమ్మ,,,**

బోయకొండకు చేరుకున్న భక్తులకు కొండపై కనిపించే అమ్మవారి ఆలయం ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మెట్ల మార్గంలో అమ్మవారిని స్మరించుకుంటూ ముందుకు సాగే ప్రతి అడుగులోనూ భక్తి భావం మరింత పెరుగుతుంది. గుడి ప్రాంగణానికి చేరుకున్న అనంతరం అమ్మవారిని దర్శించుకునే క్షణం భక్తులకు ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుంది. అమ్మను నమ్మితే కొండంత ధైర్యం.. అమ్మను కొలిస్తే మనసంతా ప్రశాంతం అన్న విశ్వాసంతో భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకుంటారు.

**ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు,,,**

ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. ఉత్సవాల సందర్భంగా బోయకొండలో భక్తుల సంద[illegible] పెరగనుండటంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. బోయకొండ గంగమ్మ తల్లి ఉత్సవాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాదు భక్తి, విశ్వాసం, సంప్రదాయం కలిసిన ఆధ్యాత్మిక వేడుక. అమ్మవారి సన్నిధికి చేరుకున్న ప్రతి భక్తుడి హృదయంలో ఒకే భావన అమ్మా నీ దయే మా బలం.

**ఈనెల 12 నుంచి బోయకొండ పిలుస్తోంది,,**

భక్తులను అమ్మవారి సన్నిధికి రమ్మంటోంది, కలియుగ కల్పవల్లి గంగమ్మ తల్లి దర్శనం కోసం భక్తజనం సిద్ధమవుతోంది, అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ తల్లి ఆశీస్సులను పొందడానికి కనీ విని ఎరుగని రీతిలో భక్తుల హాజరయ్యే అవకాశం ఉండడంతో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు కూడా చేస్తూ భక్తులకు గంగమ్మ తల్లి దర్శనం తో ఆ చల్లని తల్లి దీవెనలు కూడా అందించేలా గట్టి చర్యలే చేపడుతున్నారు.



# కలికిరిలో లాంఛనంగా సీనియర్ సిటిజన్ యూనిట్ ప్రారంభం

- నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం
- హాజరైన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం,కలికిరిలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన యూనిట్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఎన్నికల అధికారిగా,పిసీ తిమ్మయ్య ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.కలికిరి మండల యూనిట్ అధ్యక్షుడిగా సురేంద్ర రెడ్డి,కార్యదర్శిగా శివరామిరెడ్డి,కోశాధికారిగా వెంకటరమణ,ఉపాధ్యక్షులుగా గంగిరెడ్డి,జాయింట్ సెక్రటరీగా రమాదేవి,గిరి ఈసీ మెంబర్లుగా పదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతినెల సమావేశంలో నిర్వహించాలని,ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కేంద్రమైన మదనపల్లిలో అధ్యక్షులు,కార్యదర్శి జిల్లా సమావేశాలకు హాజరు కావాలని,సభ్యుల చేత చెల్లింపబడినటువంటి డబ్బును బ్యాంకులో జమ చేసి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.నూతనంగా సభ్యులందరినీ ఎక్కువ మందిని చేర్పించాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషిచేస్తామని,మెరుగైన సేవలు అందించి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మునిగోపాలకృష్ణకు సహాయ,సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల పరిశీలకులు,ఎన్నికలు అధికారి సభ్యులందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.




# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డాక్టర్ నవీన్ కుమార్ ఘన స్వాగతం

## రాజంపేట రాజకీయ పరిస్థితులపై సీఎంకు నివేదిక సమర్పణ

రాజంపేట (ప్రజా సీమ):

రాష్ట్రవ్యాప్తంగా రూ. 30,156 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న 'జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార' ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన డాక్టర్ నవీన్ కుమార్, రాజంపేట నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారాన్ని ఒక డాక్యుమెంట్ రూపంలో సీఎంకు అందజేశారు. నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడంపై ఇరువురి మధ్య విస్తృత చర్చ జరిగింది. అనంతరం డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాజంపేటలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా శ్రేణులను సమాయత్తం చేస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజంపేట అభివృద్ధి పూర్తిగా శూన్యంగా మారిందని, నియోజకవర్గం ఎంతో వెనుకబడిపోయి ఇక్కడి జీడీపీ కూడా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజంపేట సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ తరఫున నిరంతరం కృషి చేస్తున్నానని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు. తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.



# వరుణుడి కరుణతో రైతు కళ్లలో వెలుగు!

## సకాలంలో సమృద్ధి వర్షాలు కురవాలి.. పాడిపంటలతో రైతు కుటుంబాలు కళకళలాడాలి

## అత్తిరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వరుణ యోగం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు





రాజంపేట, (ప్రజా సీమ)

రైతు సంక్షేమమే లక్ష్యంగా.. సమృద్ధి వర్షాలే ఆకాంక్షగా అత్తిరాల పుణ్యక్షేత్రంలో వరుణ యోగం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజంపేట మండలంలోని ప్రసిద్ధ శ్రీ అత్తిరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు.
రాష్ట్రంలో సకాలంలో విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని.. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్‌తో పాటు పలువురు ముఖ్య



నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా లభించి, రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమన్నారు.వర్షపు నీటిని ఒడిసిపట్టడంతో పాటు చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. భవిష్యత తరాలకు నీటి కొరత లేకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.వరుణ యోగం సందర్భంగా అత్తిరాల ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. ప్రత్యేక పూజు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు

# అంగన్వాడీల కృషి అభినందనీయం

## బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం

సిద్ధవటం ప్రజా సీమ

చిన్నారుల పోషణ, ఆరోగ్యం విద్యాభివృద్ధికి అంగన్వాడీల కృషి అభినందనీయమని సిద్ధవటం మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం, ఎగువపేట లోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీలకు ఆశా వర్కర్లకు ఘన సత్కారం వేశామని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు అంగన్వాడీలు చిన్నారుల పోషణ ఆరోగ్యం విద్యాభివృద్ధికి అంగన్వాడీల సేవలు అభి నందనీయమని పేర్కొన్నారు గర్భిణీలు పిల్లలను నిరంతరం సంరక్షిస్తున్న అంగన్వాడీలను ప్రతి ఒక్కరూ అభినందించాలని తెలిపారు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల బోలో పితానికి కృషిచేసి, అంగన్వాడి సెంటర్లో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను కూడా భర్తీ చేస్తున్నారని వైద్యరంగంలో ఆశా వర్కర్లు ఇంటింటా తిరిగి అనారోగ్యాలతో బాధపడుతున్న పేషెంట్లను గుర్తించి వైద్యుల సలహా మేరకు వారికి మందు బిల్లులు ఇవ్వడం మరియు మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు ఇవ్వడం లో ఆశ వర్కర్లు సేవలు అద్భుతంగా ఉన్నాయన్నారు వీరి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మాజీ మండల అధ్యక్షులు అమర్నాథ్ శర్మ, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డీజే వైఎం అధ్యక్షులు ముసలి బాలకృష్ణారెడ్డి, కిసాన్ మోక్ష జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి అంగన్వాడీలు, సరోజినీ దేవి, తిరుపతమ్మ, ఉమాదేవి, గోపాలమ్మ, సావిత్రమ్మ, సమీరా బేగం, ఆశ వర్కర్లు, ఓబులమ్మ, పద్మజ భారతి పిల్లల తల్లులు పాల్గొన్నారు





# ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్,ఓపెన్ సైన్స్‌పై మిట్స్‌లో అవగాహన సదస్సు

## - హాజరైన ఐఈఈఈ,ఎప్సికో కంపెనీల ప్రతినిధులు





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు సెంట్రల్ లైబ్రరీ విభాగం వారు ఐఈఈఈ,ఎప్సికో వారి ఆద్వర్యంలో ఈ జర్నల్స్ పై మంగళవారం అవగహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్ పెరియసామి ప్రదీప్,ట్రైనింగ్ మేనేజర్,ఐఈఈఈ,ఎప్సికో,ఎస్.ఆర్.మంజునాథ్, రీజినల్ సేల్స్ మేనేజర్ చెన్నై పాల్గొన్నారు.ఇందులో భాగంగా రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,లైబ్రరీ ఇంచార్జి డాక్టర్ సురేష్ బాబు మరియు అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.పెరియసామి ప్రదీప్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మరియు అధ్యాపకులు పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. అందుకు కావాల్సిన పరిశోధనలకు సంబంధించిన జర్నల్స్ లైబ్రరీలో



ఐఈఈఈ, ఎప్సికో ద్వారా పొందవచ్చున న్నారు. పరిశోధన విధానాలను మరియు పద్ధతులను వాడే విధాన్నాన్ని వివరించారు.పరిశోధనలకు సంబంధించి జర్నల్స్ ఆన్లైన్ శోధన పద్దతులను విద్యార్థులకు మరియు అధ్యాపకులకు వివరించారు.ఆన్లైన్ లో పరిశోధనలకు కావలసిన సమాచారం చాలా ఉందని, అందులో మనం విలువైన సమాచారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు.అనంతరం ఎస్.ఆర్ మంజునాథ్ మాట్లాడుతూ మారుతున్న పరిశోధనా రంగంలో ఓపెన్ సైన్స్ విధానాల ప్రాధాన్యతను వివరించారు.పరిశోధనా ఫలితాలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం ,పరిశోధనకు గుర్తింపు,ప్రాచుర్యం, ప్రభావాన్ని పెంచడం వంటి అంశాలపై వివరించారు. విశ్వసనీయమైన పరిశోధనా వనరులను గుర్తించడం,అధికారిక సమాచార వేదికలను వినియోగించడం ,పరిశోధనకు అవసరమైన సమాచారాన్ని సేకరించడం, సాహిత్య సమీక్షలను మెరుగుపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పరిశోధనా వ్యాసాలు,విద్యా ప్రాజెక్టులు,ప్రచురణల నాణ్యతను పెంచడంలో ఐఈఈఈ వనరులు ఉపయోగప ´డతాయని తెలిపారు.పరిశోధన సామర్థా ్యలను పెంపొందిం చుకోవడం, నాణ్యమైన పరిశోధనా సమాచారాన్ని గుర్తించడం,అందుబాటులో ఉన్న విద్యా వనరులను సమర్థవంతంగా వినియోగిం చుకోవడంపై ఈ సదస్సులో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మరియు అధ్యాపకులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.గంగి శెట్టి విద్యార్థులు,కో–ఆర్డినేటర్ శ్రీనివాసులు,పీజీ విద్యార్థులు, పీహెచ్‌డీ పరిశోధకులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల లేఖను ఇబ్రహీం కి అందించిన మధుసూదన్ నాయుడు !

పుంగనూరు (ప్రజా సీమ) :

పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మధు సుధ నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారని, మంగళవారం అంజుమాన్ కమిటీ సెక్రటరీ ఇబ్రహీం ఒక ప్రకటనలో తెలిపారు .ఉర్దూ విద్యార్థుల ఉన్నత విద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎం.పీ.సీ బై.పి.సి , సి.ఇ.సి కోర్సులతో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన మౌలిక వసతులు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని ,మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ కళాశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మధు సుధ నాయుడు పేర్కొన్నారు అని . జూనియర్ కళాశాలకు సంబంధించిన లేఖను అంజుమాన్ కమిటీ సెక్రటరీ అయినా తనకు అందజేశారని ఆయన తెలిపారు .



# కాలాన్ని దాటిన రైలు కూత..

## రాజంపేట రైల్వే స్టేషన్‌కు 160 ఏళ్లు!
















ఎ౹ ు న
వారసత్వం..

సువర్ణ చరితం!

**రాజంపేట (ప్రజా సీమ):**

రాయలసీమ ప్రాంత వాణిజ్య ప్రగతికి, దక్షిణ భారతదేశ రైల్వే చరిత్రకు మైలురాయిగా నిలిచిన రాజంపేట రైల్వేస్టేషన్ ఘనమైన శతాబ్దిన్నర చరిత్రాత్మక ఉత్సవాలను జరుపుకోనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర రైల్వేబోర్డు నిర్వహించ తలపెట్టిన 'హెరిటేజ్ స్టేషన్ మాసోత్సవం' వేడుకలకు రేణి గుంట, వాల్తేరులతో పాటు రాజంపేట ఎంపిక కావడం విశేషం. భారతీయ రైల్వేలోని మొత్తం 108 వారసత్వ స్టేషన్లలో రాజంపేటకు చోటు దక్కింది. ఈ చారిత్రక మైలురాయిపై రైల్వేబోర్డు, హెరిటేజ్ కమిటీలు రాబోయే 4 నెలల కాలానికి పక్కా కార్యాచ రణ ప్రణాళికను రూపొందించాయి.

**ఎంపీ కృషి వల్ల 'అమృత్ భారత్ చేరికతో కొత్తలుక్!**

ఈ చారిత్రక స్టేషన్ ను ఎంపీ పెద్ది రెడ్డి వెంకట మిథున్ రెడ్డి తన నిరంతర కృషితో 'అమృత్ భారత్' స్కీం కింద చేర్పించి, ఏకంగా రూ.28.51 కోట్ల భారీ నిధులు మంజూరు చేయించారు. దీంతో ప్రయాణికులను ఆకర్షించేలా అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించి స్టేషన్కు సరికొత్త లుక్ తీసుకువచ్చారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి

దేశ రాజధానికి వెళ్లే ఢిల్లీ రైలు హాల్టింగ్ త

పాటు ప లు ాం ళ నిలుపుదలను సాకారం చేశారు. అలాగే సబ్వే నిర్మాణం కొరకు గత బడ్జెట్లో రూ.2 కోట్లు కేటాయించేలా ఎంపీ కృషి చేశారు.

**శతాబ్దిన్నర ఉత్సవాల్లో కళ్లు మిరుమిట్లు గొలిపే ప్రదర్శనలు!**

రాబోయే ఉత్సవాల ప్రత్యేక నెలలో రైల్వేబోర్డు ఆదేశాల మేరకు స్టేషన్లో జెండామార్చ్, 160 ఏళ్ల చారిత్రక ఫొటోల ప్రదర్శన, హీలియం బెలూన్లు ఎగరవేయడం, విరాసిత్ స్మారక పత్రిక ఆవిష్కరణ మరియు లేజర్ షోలు, ప్రాజెక్షన్ మ్యాపింగ్ నిర్వహించనున్నారు. స్థానిక విశిష్ట వ్యక్తులు, ఉత్తమ రైల్వే ఉద్యోగులను అవార్డులతో సత్కరించనున్నారు.

**రైల్వే జోన్ల మార్పులిలా**

బ్రిటీషు రైల్వే పాలకులు 1866 నవంబర్ 15న మద్రాస్ రైల్వే బ్రాడ్ గేజ్ మార్గంగా దీనిని ఏర్పాటు చేశారు. చెన్నై నుంచి ముంబైలను కలిపే ప్రతిష్టాత్మక 'నార్త్ వెస్ట్ లైను' కింద ఇది ప్రారంభమైంది. నాటి నుంచి ఈ స్టేషన్ పలు జోన్ల పరిధిలోకి మారుతూ వచ్చింది. 1908లో ఎంఎస్ఎం రైల్వేగా, 1956లో సదరన్ రైల్వే (గుంతకల్ డివిజన్)గా, 1977లో దక్షిణ మధ్య రైల్వే (సికింద్రాబాద్) గా మారి.. 2026లో ఏపీ సొంత రైల్వే జోన్ దక్షిణ తీర రైల్వే (విశాఖపట్నం) పరిధిలో కొనసాగుతోంది.

**1999లో నక్సల్స్ పేల్చివేత.. రూ.3 కోట్ల భారీ నష్టం!**

రాజంపేట రైల్వేస్టేషన్ సుదీర్ఘ చరిత్రలో ఒక భయానక సంఘటన చోటుచేసుకుంది. 1999 డిసెంబరు 12న పీపుల్స్ వార్ గ్రూప్కు చెందిన నక్సలైట్లు రాజంపేట రైల్వేస్టేషన్ ను బాంబులతో పేల్చివేశారు.
ఈ దాడిలో పాత స్టేషన్ భవనం ధ్వంసం కాగా.. అప్పట్లోనే రైల్వే శాఖకు రూ.3 కోట్ల మేర భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత దక్షిణమధ్య రైల్వే కొత్తభవనాలను నిర్మించింది.

**విడదీయరాని అనుబంధం**

రాజంపేట స్టేషన్లో 24 ఏళ్లు పనిచేసిన నాకు ఈ చారిత్రక స్టేషన్తో విడదీ యరాని అనుభవం ఉంది. అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నేతగా కార్మికులకు సేవలందించాను. నాడు ఏ రైలు వచ్చినా లోడింగ్ కోసం ప్రత్యేక హోల్డింగ్ ఉండేది, రాజంపేట ఇప్పుడు రైల్వే బోర్డు వారసత్వ స్టేషన్గా గుర్తించడం సంతోషదగ్గ విషయం

**పసుపులేటి సుబ్బరామయ్య రిటైర్డ్ స్టేషన్ మాస్టర్**

నేడు హెరిటేజ్ గుర్తింపు రావడం సంతోషకరం. ఇక్కడి పార్శిల్ విభాగంలో 12 ఏళ్లు పనిచేశాను. ఆ రోజుల్లో ప్లాట్ఫారాలపై వెళుతుంటే లోడింగ్ కోసం సిద్ధంగా ఉంచిన నిమ్మకాయల బస్తాల వల్ల అవతలి మనుషులు కూడా కని పించేవారు కాదు. బాంబే, కోయంబత్తూరు, ఎర్నాకులం సుదూర ప్రాంతాలకు నిరంతరాయంగా వ్యాగిన్ల ద్వారా ఎగుమతులు సాగేవి.
పరమేశ్వరరాజు, రిటైర్డ్ చీఫ్ కమర్షియల్ సూపర్వైజర్

## నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

(ప్రజా సీమ )

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ఉదయం ఉండవల్లి నివాసంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ప్రధానంగా జేఎన్‌టీయూ కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని, నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నరసరావుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా సహకరించాలని మంత్రి నారా లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు గుప్తా, కాపలవాయి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బేస్తవారిపేట మండలానికి700 క్వింటాల సెనగలు మంజూరు అయినవి ఏవో అబ్దుల్ రఫీక్

(ప్రజా సీమ )



బేస్తవారిపేట మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ బేస్తవారిపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో 35 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు తెలియజేయడం జరిగింది. ఇందుకు సంబంధించి విత్తనాలు కావలసిన రైతులు ముందుగా వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభమవుతుంది కాబట్టి అందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. బేస్తవారిపేట మండలానికి జేజి 11 రకము సెనగ విత్తనాలు 700 కింతాళ్లు మంజూరు చేయడం జరిగిందని నిబంధనల ప్రకారం ఒక ఎకరానికి గరిష్టంగా 40 కిలోల చొప్పున ఒక రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల చొప్పున విత్తనాలను పంపిణీ చేయనున్నారు. సెనగ విత్తనాల పూర్తి ధర క్వింటాలకు 9000 ు రైతులు చెల్లించి ఈ మేలురకం విత్తనాలను పొందవచ్చునని తెలియపరచడం జరిగింది.కావున మండలంలో సెనగ పంట వేసే రైతులందరూవారికిసంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బంది ని సంప్రదించి సెనగ విత్తనాల కొరకురిజిస్ట్రేషన్చేయించుకోవాల్సిందిగా తెలియపరచడం అయినది రైతులు తమ వెంట విధిగా ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ పుస్తకం అలాగే ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబరు తీసుకువెళ్లాలని సూచించడం జరిగింది.

## అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు: మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(ప్రజా సీమ )

కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన సేవలు అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ప్లేట్లు, గ్లాసులు, సిబ్బందికి యూనిఫామ్‌లను మంత్రి పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పొందిన ముగ్గురు ఆయాలకు పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు.అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, టెలివిజన్లు, ఆర్వో వాటర్, ఆట వస్తువులు, వంట సామగ్రి తదితర వసతులు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. అంగన్వాడీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించడంతో పాటు వేతనాలను రెండుసార్లు పెంచామని పేర్కొన్నారు.



## సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా గుర్రప్ప బాధ్యతలు స్వీకరణ

సిద్ధవటం (ప్రజా సీమ)

సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా గుర్రప్ప మంగళవారం సాయంత్రం నూతన బాధ్యతలు చేపట్టారు అనంతపురం జిల్లా కదిరి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని అటవీ శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ అటవీ సంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వన్యప్రాణుల సంరక్షణ కొరకై ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలపాలన్నారు



## చేనేత కార్మికుల సంక్షేమానికి పలు తీర్మానాలు

గొల్లప్రోలు : (ప్రజా సీమ )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గొల్లపూడి బీసీ భవన్‌లో చైర్మన్ నందం అబద్దయ్య అధ్యక్షతన మంగళవారం 5వ బోర్డు సమావేశం జరిగింది. చేనేత కళాకారుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక తీర్మానాలు చేసినట్లు కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ తెలిపారు.గతంలో జరిగిన 3వ బోర్డు సమావేశంలో సాధారణ మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని తీర్మానించగా, 4వ బోర్డు సమావేశంలో చేనేత కళాకారులకు నేతన్న సేవ పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను కూటమి ప్రభుత్వం ఆమోదించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలకు బోర్డు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా 50 సంవత్సరాలు దాటిన ప్రతి చేనేత కులస్తుడికి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని, అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా జీవో నంబర్ 174ను రద్దు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు జయకృష్ణ తెలిపారు.





## గొల్లప్రోలు-సూరంపేట మధ్య రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణపై పరిశీలన

గొల్లప్రోలు (ప్రజా సీమ )

గొల్లప్రోలు--సూరంపేట గ్రామాల మధ్య ప్రతిపాదిత రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రతిపాదనలపై మంగళవారం కాకినాడ ఆర్డీవో మల్లిబాబు పరిశీలన చేపట్టారు.ఈ మేరకు గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతిపాదిత రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూముల వివరాలు, భూసేకరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై రైతులతో ఆర్డీవో చర్చించారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకుని, భూసేకరణ ప్రతిపాదనలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, సంబంధిత రైతులు పాల్గొన్నారు.





ప్రజాసీమ

# ప్రాథమిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం

## - వర్చువల్‌గా మూడు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభం





మ్రదనపల్లె (ప్రజా సీమ) :

గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను స్థానికంగానే మరింత చేరువగా అందుబాటులోకి తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గంలోని జనార్ధనపురం నుంచి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ,వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా 24 జిల్లాలలో 83 నియోజకవర్గాలలోని 267నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను వర్చువల్‌గా ప్రారంభించారు.మదనపల్లె కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అన్నమయ్య జిల్లాలో నిర్మించిన మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల శిలాఫలకాలను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గాలివీడు మండలం తూముకుంట గ్రామంలో రూ.16.50 లక్షలు,లక్కిరెడ్డిపల్లి మండలం లక్కిరెడ్డిపల్లి గ్రామంలో రూ.11 లక్షలు,పెద్దమండ్యం మండలం నత్తి ఓబన్నగారిపల్లిలో రూ.17.88 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మూడు భవనాలను ప్రారంభించినట్లు తెలిపారు.నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో మొత్తం రూ.45.38 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాలను నిర్మించినట్లు వివరించారు .గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి గ్రామంలోనే ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఆరోగ్య కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.క్లినిక్స్‌లో ఎం.ఎల్.హెచ్.పి,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తల ద్వారా ఆరోగ్య సేవలు అందించడంతోపాటు అవసరమైన మందులు,14 రకాల ప్రాథమిక వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అవసరమైన రోగులను సమీప పీహెచ్‌సీ లేదా ఉన్నతస్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేసే సదుపాయం ఉంటుందన్నారు.తల్లి-శిశు ఆరోగ్యం,సాధారణ వ్యాధుల గుర్తింపు - చికిత్స,ఎన్‌సీడీ స్క్రీనింగ్,ఆరోగ్య అవగాహన, నివారణాత్మక ఆరోగ్య సేవలు తదితరాలను గ్రామస్థాయిలోనే అందించేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజలు ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,డీఎంహెచ్ఓ డాక్టర్ వై.శ్రీనివాసులు డీపీఎంఓ డాక్టర్ బి.రమేష్ బాబు,డీఎంఓ డాక్టర్ వెంకటరమణ రెడ్డి,వైద్య సిబ్బంది,ఎం.ఎల్.హెచ్.పీలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం, చంద్రబాబు ప్రభుత్వం రాహుకేతువులుగా దాపురించాయి

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రజల పాలిట రాహుకేతువులుగా దాపురించాయని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటుతున్నాయని, తెడ్డు మాత్రం గడప దాటడం లేదు అన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ఉందన్నారు. 2026 గురించి మాట్లాడకుండా పదేపదే 2047 గురించి మాట్లాడడం ఇద్దరికీ పరిపాటి అయిందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు. ఏమి కోనేలా, తినేలా లేవని, గృహిణిలు వంటగదికీ పోవాలంటే భయపడి పోతున్నారని వాపోయారు. నిత్యవసర సరుకుల ధరల నియంత్రణలో ఘోర వైఫల్యం చెందాయని ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల్లో ప్రజలు తమ ఓట్ల ద్వారా ఎన్డీఏ కూటమి పార్టీలకు వాతలు పెట్టాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేష్, వేమయ్య, బద్రీ, రాఘవయ్య, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



# రేనాటి వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న

## - ఐపిసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ ప్రశంసలు

మదనపల్లె (ప్రజా సీమ) :

రేనాటి వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,ధైర్యసాహసాలకు ప్రతీక వడ్డె ఓబన్న వర్ధంతిని మంగళవారం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత ఓబిసి ఛైర్మన్,జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ ఆధ్వర్యంలో పట్టణంలో రింగ్ రోడ్డు కూడలిలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో జరిగిన సాయుధ పోరాటంలో వడ్డె ఓబన్న కీలక పాత్ర పోషించారు.వడ్డెరలు,బోయలు,చెంచులతో కూడిన పోరాట బృందాలను సమన్వయం చేస్తూ బ్రిటిష్ బలగాలకు వ్యతిరేకంగా గెరిల్లా పద్ధతిలో ధైర్యంగా పోరాడారని కొనియాడారు.1846లో కోవెలకుంట్ల సబ్ ట్రెజరీపై జరిగిన దాడి సహా అనేక పోరాటాల్లో ఆయన తన వీరత్వాన్ని చాటుకున్నారన్నారు.చివరకు 1846 అక్టోబర్ 6న జగన్నాథకొండ వద్ద జరిగిన పోరాటంలో వీరమరణం పొందారన్నారు.వడ్డె ఓబన్న త్యాగం కేవలం వడ్డెర సమాజానికే కాదు,తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు.ఆయన ధైర్యం,ఆత్మగౌరవం,దేశం కోసం చేసిన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నారు .అణచివేతకు తలవంచకుండా స్వేచ్ఛ కోసం పోరాడిన మహావీరుడు వడ్డె ఓబన్న అని,ఆయన చరిత్రను ప్రతి ఒక్కరికీ తెలియజేయడం మన బాధ్యత అన్నారు.ఆయన ఆశయాలు,పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలన్నారు.వడ్డె ఓబన్న ఆశయసాధనకు కృషి చేద్దామని ఆయన



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయచోటి వెంకటసుబ్బయ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు గొడ్డెల్లా రమణయ్య(వార్త),జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా యువత అధ్యక్షులు నంద్యాల నాగరాజు,వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా గౌరవ సలహాదారు బత్తుల పవన్,మాజీ అధ్యక్షులు ఇరగదిడ్ల గురుప్రసాద్,వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చల్లా మధు,మంజుల రామక్రిష్ణ, బత్తుల గోపి,ఆర్.రచయ్య,తమ్మిశెట్టి వేణు,అల్లం రమణ,రంగనాయకులు,దేరంగుల లక్ష్మినారాయణ,కొర్రపోతుల వాసు,వేముల వెంకటసుబ్బయ్య ,గొడ్డెల్ల ఆంజనేయులు, తమ్మిశెట్టి సుబ్బయ్య, తమ్మిశెట్టి సుబ్బారాయుడు, తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ అక్రమ వసూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## - కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి దృవకుమార్ రెడ్డి

## - డిప్యూటీ ఎంపిడిఓ, ఇఓ లకు వినతిపత్రం

వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక రైతు బజార్ లో నెలకొని ఉన్న అక్రమ వసూళ్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలంరెడ్డి దృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, ఇఓ కవిత లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు ఉపయోగ పడే విధంగా రైతు బజార్ లను ఏర్పాటు చేశారన్నారు. అయితే వేలం పాట పాడిన కాంట్రాక్టర్ ఒక్కో మూట మీద రూ. 40, టమోటా బాక్స్ పై రూ.20 లు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే రైతు బజార్ లోని చిన్న గదికి నెలకు రూ. 3 వేలు, ముందు భాగాన రోజుకు రూ.300 లు గేటు వసూలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇదంతా రైతు బజార్ కి విచ్చేసే కొనుగోలు దారులపై భారం పడుతోందన్నారు. టెండర్ పాడిన కాంట్రాక్టర్, గ్రామ పంచాయతీ కోసం రైతు బజార్ ఏర్పాటు చేసినట్లు ఉందన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి సంబంధిత వాటిపై నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, వేమయ్య, రవీంద్రారెడ్డి, వెంకటేష్, బద్రీ, ఉత్తన్న, అమర్, రాఘవయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు స్ఫూర్తినిచ్చేలా నిలవాలి

## - ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు జీవి రెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

యువతకు స్ఫూర్తినిచ్చేలా కార్యసాధన కొనసాగించాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, న్యాయవాది జీవి రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లాకు చెందిన టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జీవి రెడ్డిని తన కార్యాలయంలో కలిశారు. అనంతరం వివిధ సామాజిక, రాజకీయ, భవిష్యత్ కార్యాచరణ తదితర వాటిపై సలహాలు సూచనలు చేశారు. యువత తోనే దేశ భవిష్యత్ దాగి ఉందని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ బాబు పాల్గొన్నారు.



# నో అబ్జక్షన్ సర్టిఫికెట్ల జారీకి సింగిల్ విండో ఏర్పాటు చేయాలి

## - ప్రతి నాలుగు వార్డులకు ఒకచోట సౌకర్యం కల్పించాలి

## - నిర్దిష్ట కాలపరిమితిలో సర్టిఫికెట్లు జారీ చేయాలి

## - మదనపల్లె వైకాపా ఇంచార్జ్ ఎస్.నిసార్ అహ్మద్





మదనపల్లె (ప్రజా సీమ) :

త్వరలో జరుగనున్న మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు అవసరమైన నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు,నో డ్యూ సర్టిఫికెట్లు పొందేందుకు సంబంధిత మునిసిపల్, పోలీస్ శాఖలకు దరఖాస్తు చేసుకుంటున్నారని,అయితే సర్టిఫికెట్ల జారీ విషయంలో అధికారులు జాప్యం చేస్తున్నారనే విషయాన్ని పలువురు అభ్యర్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని,ఈ నేపథ్యంలో అభ్యర్థులు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా,ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి నాలుగు మునిసిపల్ వార్డులకు ఒక వార్డు సచివాలయంలో సింగిల్ విండో విధానాన్ని ఏర్పాటు చేసి,మునిసిపల్ మరియు పోలీస్ శాఖలకు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లు,నో డ్యూ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులను అక్కడే శాఖల సమన్వయంతో త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్.నిసార్ అహ్మద్ జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మను కోరారు.ఈ మేరకు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టరుని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ అభ్యర్థులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే కేంద్రంలో దరఖాస్తులు సమర్పించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని,ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి,ఆ గడువులోగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్స్,నో డ్యూ సర్టిఫికెట్లు జారీ అయ్యేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.మునిసిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో సమయం కీలకమైనందున, సర్టిఫికెట్ల జారీ ఆలస్యం వల్ల ఏ అభ్యర్థికీ ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నాలుగు వార్డులకు ఒక సింగిల్ విండో - నిర్దిష్ట గడువులో సర్టిఫికెట్లు అనే విధానం అమలు చేస్తే అభ్యర్థులకు సౌలభ్యం కలగడంతోపాటు,మునిసిపల్ మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం మెరుగుపడి ప్రక్రియలో పారదర్శకత,జవాబుదారీతనం పెరుగుతుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఈ అంశాన్ని పరిశీలించి,సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ నాయక్,యూనస్, మాధవ రెడ్డి,నూర్ మొహియుద్దీన్ ఖాన్,ఎన్.నవాజ్ అలీ ఖాన్,అనిల్ కుమార్ రెడ్డి,సాంబశివారెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,చరణ్, నాగమణి,షేక్ జబి,యాసిన్,రియాజ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్చువల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

(ప్రజా సీమ)

మార్కాపురం జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచించారు.మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు మండలం వెల్లుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ సెంటర్ శిలాఫలకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు అవసరమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎలినో ప్రభావం నుంచి రాష్ట్రానికి విముక్తి కలగాలి: ఎమ్మెల్యే ముత్తుముల

(ప్రజా సీమ)

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన వరుణ దేవుని యాగంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 దేవాలయాల్లో నిర్వహిస్తున్న వరుణ యాగాల్లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి విముక్తి కలగాలని, విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. గిద్దలూరు నియోజకవర్గం సస్యశ్యామలంగా మారి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి, శివపార్వతుల ఆశీస్సులతో వరుణదేవుడు కరుణించి రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిపించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకుపాలెం వద్ద ఆహ్లాదకర 'నగరవనం' ప్రారంభం

## ప్రజలందరూ నగరవనం సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(ప్రజా సీమ)

వినుకొండ--వెల్లటూరు రోడ్డులోని వెంకుపాలెం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'నగరవనం'ను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా అందించిన ప్రత్యేక సందేశాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, కూటమి నాయకులు, అధికారులు వీక్షించారు.అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. నగరవనం పిల్లలు, పెద్దలకు ఆహ్లాదాన్ని పంచడంతో పాటు ట్రెక్కింగ్‌కు కూడా అనువైన ప్రదేశంగా ఉంటుందని తెలిపారు. ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# గిద్దలూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల

(ప్రజా సీమ) –

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారంపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ సునీతతో సమాలోచనలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత, బోర్లు ఎండిపోవడం, తాగునీటి సరఫరా పరిస్థితిపై చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలతో పాటు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులు ఏర్పాటు చేయడం, బోర్ల మరమ్మతులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి చర్యలను సమన్వయంతో చేపట్టి ప్రజలకు నిరంతర తాగునీరు అందించాలని సూచించారు.

# వెలుగు సంస్థ,గరుండ స్కీంలో వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే

మదనపల్లె (ప్రజా సీమ) :






మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ అండ్ నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు మంగళవారం వెలుగు ప్రత్యేక పాఠశాల,వెలుగు గరుండ స్కీం (గ్రూప్ హోమ్ ఫర్ అడల్ట్స్) నందు ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ డే ను నిర్వహించారు.వెలుగు ప్రత్యేక పాఠశాల,వెలుగు గరుండ స్కీం నందు ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వెలుగు సోషల్ వర్కర్ యం.గీత,ప్రిన్సిపాల్ పి లీనా కుమారి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వరల్డ్ సెరెబ్రల్ పాల్సీ డే ప్రతి సంవత్సరం అక్టోబర్ 6న నిర్వహిస్తున్నామనీ,ఈ సంవత్సరం 2026 సందేశం ప్రత్యేకం మరియు ఐక్యత (యునిక్యూ అండ్ యునైటెడ్) అనే నినాదాన్ని నిర్ణయించారు.మస్తిష్క పక్షవాతం (సెరిబ్రల్ పాల్సీ) ఉన్న వ్యక్తుల విభిన్న అనుభవాలను గౌరవిస్తూనే,మరింత కలుపుగోలు సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలనే సందేశాన్ని ఇస్తుందని తెలిపారు.స్పెషల్ ఎడ్యుకేటర్ జె.ఎన్.విజయ కుమారి మాట్లాడుతూ సెరిబ్రల్ పాల్సీ అంటే మెదడు పక్షవాతం అనీ,ఇది ఒక రుగ్మత అనీ,దీనిని నయం చేయడానికి ఎటువంటి మందులు లేవనీ తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలకు ఫిజియో థెరపీ,ఆక్యుపేషనల్ థెరపీ,ఆపరేషన్స్,సహాయ పరికరాలు ఉపయోగించడం ద్వారా వీరిలో రుగ్మత తీవ్రతను తగ్గించగలమేగానీ నయం చేయలేమన్నారు.ఈ సెరిబ్రల్ పాల్సీలోని రకాలు వైవిధ్యాలు గురించి తెలియజేస్తూ సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లల్ని ఒక సమూహంగా చేర్చి సమాజంలో కలిపి వారికీ అన్ని సహాకారాలు పొందే అవకాశం కల్పించడం కోసం ఈ రోజును జరుపుకుంటున్నామనీ తెలిపారు.అనంతరం వార్డెన్ స్వీటీ మాట్లాడుతూ సెరిబ్రల్ పాల్సీ మూడు రకాలని,అవి స్పాస్టిక్ సెరిబ్రల్ పాల్సీ,అటాక్సిక్ సెరిబ్రల్ పాల్సీ,డైస్కినెటిక్ సెరిబ్రల్ పాల్సీ ఉంటాయన్నారు.వీరికి ఫిజియో థెరపీ చేయడం వలన కండరాలలో కదలికలు తీసుకోని రావడం వలన వారి జీవితాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,స్పెషల్ ఎడ్యుకేటర్స్ యస్.రాధమ్మ జె.ఎన్ విజయ కుమారి వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే చదలవాడ

**120 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ**

**కోటప్పకొండ జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రయాణ కష్టాలకు పరిష్కారం**

**భారతి లైఫ్‌లైన్ ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవ**

**విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ.. మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**మా పిల్లల భవిష్యత్తుకు బాసటగా నిలిచారంటూ ఎమ్మెల్యేకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు**

నరసరావుపేట, అక్టోబర్ 6 ప్రజాసాక్షి :

కోటప్పకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత జూలైలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో విద్యార్థులకు ఇచ్చిన హామీని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నిలబెట్టుకున్నారు. భారతి లైఫ్‌లైన్ ఫౌండేషన్ సహకారంతో 8, 9, 10 తరగతులకు చెందిన 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సరికొత్త సైకిళ్లను పంపిణీ చేశారు.గొనెపూడి, కొండకావూరు, గురవయ్యపాలెం, పమిడిమర్రు తదితర గ్రామాల నుంచి పాఠశాలకు సరైన బస్సు, ఆటో సౌకర్యాలు లేక విద్యార్థులు కిలోమీటర్ల మేర నడిచి వస్తున్న విషయాన్ని అప్పట్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే, చదువుకు ప్రయాణం అడ్డంకి కాకూడదని, అందరికీ సైకిళ్లు సమకూరుస్తానని హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 120 మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తే సమాజానికి నిజమైన సంపద అని అన్నారు. పేదరికం, ప్రయాణ సౌకర్యాల లేమి పిల్లల చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుని శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నరసరావుపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉదారంగా సహకరించిన భారతి లైఫ్‌లైన్ ఫౌండేషన్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సైకిళ్ల పంపిణీపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



తమ పిల్లలు ఎండ, వానలను లెక్కచేయకుండా కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్లాల్సి వచ్చేదని, తమ పిల్లల సమస్యను అర్థం చేసుకుని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతూ పాఠశాల నుంచి శివ కుటుంబం వరకు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టి ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివ కుటుంబం ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటి, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భారతి లైఫ్‌లైన్ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటప్పకొండలో 2 కోట్లతో 'నగరవనం' ప్రారంభం





(ప్రజా సీమ)

ప్రసిద్ధ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులు, ప్రకృతి ప్రేమికులకు ఆహ్లాదాన్ని అందించేలా గిరి ప్రదక్షిణ రోడ్డు పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో ?2 కోట్లతో ఏర్పాటు చేసిన 'నగరవనం'ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ--పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పుణ్యక్షేత్రాల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నగరవనం భక్తులకు ఆహ్లాదకర వాతావరణాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తుందని పేర్కొన్నారు. కోటప్పకొండలో జరిగిన కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై నగరవనంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. కోటప్పకొండను పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నగరవనంలో పారిశుధ్యం, తాగునీరు, భక్తుల భద్రత, పిల్లల ఆటస్థలాలు, విశ్రాంతి షెల్టర్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి





## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(ప్రజా సీమ) :

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9న జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజాబాబు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్యనారాయణతో కలిసి మంగళవారం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి హెలిప్యాడ్, ప్రజా వేదిక, పార్టీ కార్యకర్తల సమావేశానికి సంబంధించిన సభా ప్రాంగణాల్లో చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు.ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విఐపిలకు ఆహ్వానాలు ఆర్డీవోను సమన్వయ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు.సమీక్షలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీఓ అనుపమ, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## మేడికుర్తిలో ఉచిత పశువైద్య శిబిరం, అవగాహన ర్యాలీ

**కలికిరి ప్రజాసీమ :**

కలికిరి మండలం మేడికుర్తి గ్రామంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్.వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి విద్యార్థులు రావెప్ ,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం, అవగాహన ర్యాలీ నిర్వహించారు.మజ్జివాండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో 76 ఆవులు, 82 మేకలు, 10 గేదెలను పరీక్షించారు. పశువులకు బాహ్య పరాన్నజీవుల నివారణకు అమిట్రాజ్ ద్రావణాన్ని పిచికారీ చేయడంతో పాటు నులిపురుగుల నివారణకు ఫెన్‌బెండజోల్ మందులు అందించారు. పశువుల జీర్ణక్రియ మెరుగుపడేందుకు డైజీవెట్ పౌడర్ వినియోగంపై రైతులకు సూచనలు చేశారు.అనంతరం మేడికుర్తిలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించి పరిశుభ్రత, విద్య, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, నేల ఆరోగ్యం వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం డాక్టర్ కే. వెంకట ముని నాయుడు, డాక్టర్ సీహెచ్. గిరి పర్యవేక్షణలో జరగగా, కళాశాల ప్రొఫెసర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు, కెవికె అధికారులు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు



## వైఎస్ మదీనాపురంలో తప్పని రోడ్డు కష్టాలు

### - పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు శూన్యం

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పంచాయతీ పరిధిలోని వైస్ మదీనపురంలో రోడ్డు వ్యవస్థ అధ్వానంగా మారిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు మాజీ ఎంపిటిసి రహంతుల్లా ఖాన్ వెల్లడించారు. మంగళవారం స్థానిక ప్రజలతో కలిసి రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 200 కుటుంబాలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, వర్షాలు పడినప్పుడు గుంతలు ఏర్పడి ప్రజలు అవస్థలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు మాత్రం శూన్యమన్నారు. ప్రధానంగా స్కూళ్లకు వెళ్లేందుకు విధ్యార్థులకు, అత్యవసర ఆసుపత్రులకు వెళ్లాలంటే వృధ్ధులు, మహిళలకు అసౌకర్యంగా నెలకొని ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసుల తరుపున విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాబావల్లి, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణంలో నిల్వల పై ఏజీ ఆడిట్ బృందం తనిఖీలు

**గొల్లప్రోలు : (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మండలంలోని స్రవంతి ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణంలో మంగళవారం ఉదయం ఏజీ ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించింది. ఎరువుల కొనుగోలు, విక్రయాలు, నిల్వలకు సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలించారు. అలాగే దుకాణంలో ఉన్న ఎరువుల భౌతిక నిల్వలను తనిఖీ చేసి, రికార్డుల్లో నమోదైన వివరాలతో సరిపోల్చారు. తనిఖీల సందర్భంగా దుకాణంలో నిర్వహిస్తున్న రికార్డులు, స్టాక్ వివరాలు సక్రమంగా ఉన్నట్లు ఏజీ ఆడిట్ బృందం నిర్ధారించింది. రికార్డుల్లో ఉన్న వివరాలకు, వాస్తవంగా ఉన్న ఎరువుల నిల్వలకు ఎలాంటి తేడాలు లేవని పరిశీలనలో తేలింది.అనంతరం ఏజీ ఆడిట్ బృందం తదుపరి తనిఖీల నిమిత్తం కిర్లంపూడి మండలానికి వెళ్లింది. ఈ తనిఖీల్లో ఏజీ ఆడిటర్ జి. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కేవీవీ సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి చంటిబాబు పాల్గొన్నారు.





## బోయకొండ గంగమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించనున్న జనసేన నాయకులు!

**పుంగనూరు ప్రజాసీమ :**

ప్రముఖ శక్తి పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం నందు అమ్మవారికి బుధవారం ఉదయం 6 గంటలకు ప్రధానినరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా ప్రస్థానం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి సహకారంతో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చిన్న రాయల్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో .దేశ సేవలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం మరింత బలోపేతం కావాలని,వికసిత్ భారత్ సంకల్పం సాకారం కావాలని,దేశం మరింత బలమైన, సుసంపన్నమైన, ఆత్మనిర్భర భారతదేశంగా అభివృద్ధి చెందాలనిఅమ్మవారి ఆశీస్సులు ప్రధాని నరేంద్ర మోదీ కి లభించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థనలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు కూటమి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.



## మాజీ ఎంపీ వంగా గీత వ్యాఖ్యలకు జనసేన నేతల కౌంటర్

### కొత్తపల్లి మండలానికి రండి.. పవన్ కళ్యాణ్ హయాంలో జరిగిన అభివృద్ధి చూపిస్తాం

**పిఠాపురం : (ప్రజా సీమ )**

పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి జరగలేదంటూ మాజీ ఎంపీ వంగా గీత చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఉప్పాడ--కొత్తపల్లి మండల జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు కొత్తపల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాజీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. అభివృద్ధి జరగలేదని విమర్శలు చేసే ముందు ఒక్కసారి ఉప్పాడ--కొత్తపల్లి మండలంలోని గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పలు గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సంబంధిత పనులు, స్మశానవాటికల అభివృద్ధి, చెరువుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.అలాగే మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అందించిన సహాయ కార్యక్రమాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించవచ్చని అన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజలను, స్థానిక పరిస్థితులను స్వయంగా తెలుసుకున్న తర్వాతే అభివృద్ధిపై రాజకీయ విమర్శలు చేయాలని జనసేన నాయకులు సూచించారు.పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని వారు తెలిపారు. రాజకీయ విమర్శలు చేయడం కంటే క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధిని పరిశీలించడం మంచిదని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఉప్పాడ--కొత్తపల్లి మండల జనసేన పార్టీ నాయకులు, గ్రామ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టైలర్ సొసైటీ ప్రమోటర్ల డీడీల అందజేత

**గొల్లప్రోలు:(ప్రజా సీమ )**

టైలర్ ఫెడరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు టైలర్ వృత్తిదారులను అర్హులుగా చేయడంలో భాగంగా సొసైటీలను ఏర్పాటు చేసి, సభ్యులను చేర్పించిన సొసైటీ ప్రమోటర్లు తమ బాధ్యతలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సొసైటీ ప్రమోటర్లు అధిక సంఖ్యలో సొసైటీలకు సంబంధించిన డీడీలను తీసి జౌళి శాఖ సహాయ సంచాలకులు (ఏడీ) సూరిబాబుకు అందజేశారు.డీడీలు అందజేసిన వారిలో గొల్లపాలెం మండలం నుంచి ఉడత గోపాలకృష్ణ, అన్నవరం నుంచి పసుపులేటి బాబ్జి, కోటనందూరు నుంచి గోవింద్, పెద్దాపురం నుంచి గుడివాడ కనకరత్నం, కాకినాడ నుంచి బండారు సుబ్రహ్మణ్యం, కోనసీమ జిల్లా కపిలేశ్వర మండలం నుంచి లేగా సుబ్రహ్మణ్యం, గొల్లప్రోలు మండలం నుంచి బత్తుల కొండలరావు ఉన్నారు.



## బలిజ సంఘీయులు ఐక్యంగా ఉండాలి

### - ఈనెల 25న బలిజ చైతన్య సదస్సు

**వేంపల్లె ప్రజాసీమ:**

బలిజ సంఘీయులు ఐక్యంగా ఉండి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని కార్యక్రమ సమన్వయకర్త పసుపులేటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బలిజ సంఘం కార్యాలయంలో బలిజ సంఘీయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ సంఘీయులు అందరూ ఐక్యంగా ఉంటేనే సంఘం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రేటర్ రాయలసీమ మహాబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం బలోపేతం, యువతలో చైతన్యం, సమాజ అభివృద్ధిపై చర్చించేందుకు ఈనెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు కడపలోని మాధవి కన్వెన్షన్ హాల్ నందు కడప,అన్నమయ్య జిల్లాల బలిజ చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ప్రధాన వక్తగా నంద్యాలకు చెందిన ఆర్జీఎం శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శాంతి రాముడు హాజరై బలిజ సంఘీయులకు దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. బలిజ కుల సంక్షేమాభివృద్ధికీ, రాజకీయ చైతన్యమే కార్యక్రమ లక్షమన్నారు. ఈ కార్యక్రమానికి బలిజ సంఘ సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యనిర్వాహకులు రాయలసీమ అధ్యక్షుడు సమతం రాము, దేవసం గిరిబాబు, సుంకర రవిశంకర్, బండి ప్రసాద్, పల్మూరి అరవింద్, బెల్లంకొండ గోపి, హరీష్, వేంపల్లె బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, డాక్టర్ రంగయ్య, ప్రెసిడెంట్ కటిక చంద్రశేఖర్, కమిటీ సభ్యులు ఎద్దుల రామచంద్ర, డాక్టర్ రాజారాం, కోలా మారుతి వరప్రసాద్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### - వైసిపి యువనేత కావలి కృష్ణతేజ

**వేంపల్లె ప్రజాసీమ:**

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, వైఎస్ఆర్సిపి అధిష్టానం తమకు నిర్దేశించిన గుర్తింపుతో పార్టీ అభివృద్ధికి దోహద పడాలని గండి దేవస్థానం మాజీ ఛైర్మన్, యువనేత కావలి కృష్ణతేజ సూచించారు. మంగళవారం ఇడుపులపాయ గ్రామ పంచాయతీలోని మారుతి నగర్ ప్రాంతానికి చెందిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్వయంతో పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సమిష్టి కృషి అందించాలని, కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి శ్రావణ్, గోపినాథ్, సుకర్ణ, సుధాకర్, రవి, శేఖర్, బాబు, రెడ్డయ్య, గంగయ్య, హనుమంతు, శ్రీరాములు, వెంకటేష్, శివశంకర్, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి.

**పీలేరు ప్రజా సీమ :**

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో రాష్ట్రంలోని నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలు మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల గురించి మరియు సచివాలయ ఉద్యోగుల అరెస్టు గురించి డీఎస్సీ పైన నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులను వైఎస్ జగన్ దృష్టికి హరిప్రసాద్ రెడ్డి తీసుకెళ్లారు. ముఖ్యంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్ విషయంలో కూటమి ప్రభుత్వం రోజుకో మాట మారుస్తూ నిరుద్యోగులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోందని వివరించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన బకాయిలు విడుదల కాకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని విస్మరించి యువతను మోసగించిన తీరును ఈ సమావేశంలో చర్చించారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎండగట్టాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు అవసరమైన ప్రచార వ్యూహాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై వైఎస్ జగన్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.



# ఇళ్ల మధ్య లో సెల్ టవర్ వద్దంటూ

## మహిళల ఆందోళన..

## నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్




గొల్లప్రోలు : (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణం పల్లపు వీధిలో నివాస ప్రాంతాల మధ్య మరో సెల్ టవర్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గొల్లప్రోలులో మహిళలు రోడ్డెక్కారు. జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో కొత్త టవర్ నిర్మాణానికి చేపడుతున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఇప్పటికే అదే ప్రాంతంలో ఒక సెల్ టవర్ ఉండగా, దానికి కూతవేటు దూరంలోనే మరో టవర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల్లో వరుసగా సెల్ టవర్లు ఏర్పాటు చేయడం వల్ల తమకు ఇబ్బందులు కలుగుతాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.రేడియేషన్‌పై భయాందోళనలుప్రస్తుత టవర్ వల్ల రేడియేషన్ ప్రభావంపై ఇప్పటికే స్థానికుల్లో ఆందోళన ఉందని మహిళలు పేర్కొన్నారు. ఇప్పుడు దానికి సమీపంలోనే మరో టవర్ ఏర్పాటు చేస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందేమోనన్న భయంతో ఉన్నామని తెలిపారు .రేడియేషన్ కారణంగా తలనొప్పి, నిద్రలేమి, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోగ్య సమస్యలకు సెల్ టవర్ రేడియేషన్ కారణమనే అంశంపై శాస్త్రీయ ఆధారాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కూడా స్థానికులు కోరారు.జనావాసాల్లో నిర్మాణాలకు అనుమతులపై ప్రశ్నలునివాస ప్రాంతాల్లో భారీ కమ్యూనికేషన్ టవర్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే ముందు స్థానిక ప్రజల భద్రత, సౌకర్యాలు, ప్రాంత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. ప్రజల అభ్యంతరాలను అధికారులు పరిగణనలోకి తీసుకుని నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# మిషన్ మార్చి-2027ను పక్కాగా అమలు చేయాలి

- విద్యారంగంలో అన్నమయ్యను ముందంజలో నిలపాలి
- మౌలిక వసతులు,నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు





మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లాలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసి,విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు,నాణ్యమైన బోధన అందించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం పాఠశాల విద్యాశాఖ పనితీరు,విద్యా కార్యక్ర ´మాల అమలు,విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు,పదో తరగతి ఫలితాల మెరుగుదల,ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) నమోదు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు,పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,నిధుల వినియోగం,విద్యార్థుల ప్రవేశాలు,బడి బయట ఉన్న పిల్లలు,విద్యార్థుల హాజరు,డ్రాపౌట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.మనబడి,నాడు-నేడు,పీఎం శ్రీ పాఠశాలల నిర్మాణం,మౌలిక వసతుల పనులతో పాటు ఆడిటోరియం నిర్మాణాలను కూడా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం సకాలంలో వినియోగించి, పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.నిధుల వినియోగం సక్రమంగా జరిగితేనే కేంద్ర ప్రభుత్వం నుంచి తదుపరి విడత నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.మోడల్ ప్రైమరీ స్కూల్స్‌కు సంబంధించిన ఐదు కాంపోనెంట్ల కింద,అలాగే మనబడి-- మన భవిష్యత్తు పథకం కింద పాఠశాలల్లో మిగిలి ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేజర్,మైనర్ మరమ్మతు పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .విద్యుత్ సదుపాయం, తాగునీటి వసతి తదితర మౌలిక వసతులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిస్థాయిలో కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు.పనుల వాస్తవ పరిస్థితి,ఎదురవుతున్న సమస్యలు,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,మౌలిక వసతుల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించి,సమస్యలను గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో పదో తరగతి ఫలితాల మెరుగుదలకు మిషన్ మార్చి-2027ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల గైర్హాజరు,డ్రాపౌట్లకు గల కారణాలను గుర్తించి,వాటిని నివారించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు.బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యాశాఖకు సంబంధించిన ప్రాధాన్యతా కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసేందుకు వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల న్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష అధికారిణి అనురాధ,ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

- సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్




మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళనకు ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంఘీభావం తెలిపారు.మంగళవారం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో సంవత్సరాల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను దశలవారీగా కాకుండా న్యాయమైన విధానంలో రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,అప్పటి వరకు వారికి పూర్తి వేతనాలు,ఈపీఎఫ్,ఈఎస్ఐ తదితర సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని కోరారు.కాంట్రాక్ట్ ఉద్యోగులకు మెడికల్ లీవ్,ఆరోగ్య సదుపాయాలు,కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డు,బదిలీ సౌకర్యం వంటి ప్రాథమిక ఉద్యోగ హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.విధి నిర్వహణలో ఉద్యోగి మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి తగిన పరిహారం,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే విధానాన్ని అమలు చేయాలని కోరారు.వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ,కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించడంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని,ఉద్యోగులపై ఎటువంటి వేధింపులు లేదా ప్రతీకార చర్యలు తీసుకోకుండా సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సిద్దవటం మండలానికి చేరుకున్న నమో సేవా సంకల్ప పాదయాత్ర

సిద్దవటం ప్రజా సీమ

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకొని దేవుని కడప నుండి ఒంటిమిట్ట దేవాలయం వరకు బయలు దేరిన నమో సేవా సంకల్ప పాదయాత్ర మంగళవారం సిద్దవటం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా బీజేవైఎం రాయలసీమ జోనల్ ఇంచార్జి గుడిపాటి సుబ్బరాజు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రగతి కోసం గత 20 సంవత్సరాలుగా పాటు పడుతున్నారన్నారు. పాదయాత్ర భాకరాపేటకు చేరుకోవడంతో వారిని కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సింగల్విండో అధ్యక్షులు దశరథ రామా నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు కె .మల్లికార్జున్, బీజేవైఎం సిద్ధవటం మండల అధ్యక్షులు ముసలి. బాలకృష్ణ రెడ్డి, కిసాన్ మోర్చా కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు, టీడీపీ యువ నాయకులు ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదం పొంచి ఉండడంతో పశువైద్యశాల తరలింపు

## హౌసింగ్ కార్యాలయంలో తాత్కాలిక ఏర్పాట్లు.. పరిశీలించిన అధికారులు , జనసేన నాయకులు

గొల్లప్రోలు : (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలోని పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో, పశువులకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలికంగా మరో భవనంలోకి తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని హౌసింగ్ ఆఫీస్ విభాగంలో పశు వైద్యశాలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.ఈ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతితో కలిసి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం వల్ల సిబ్బంది, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు, పశుపోషకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే వైద్య సేవలను హౌసింగ్ కార్యాలయంలోకి మార్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నూతన ప్రదేశంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సినీ పరిశ్రమలో కాలం ఎవరిని ఎప్పుడు ఎక్కడ నిలబెడుతుందో చెప్పడం కష్టం.

ఒకప్పుడు చిన్న పాత్రల్లో కనిపించిన నటులే తర్వాత స్టార్ హీరోలుగా ఎదుగుతుంటారు. అలాగే స్టార్ హీరోలుగా ఉన్నవారు కాలక్రమంలో విభిన్నమైన పాత్రలు చేస్తూ తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఓ ఆసక్తికరమైన కాంబినేషన్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే.. దాదాపు 26 ఏళ్ల తర్వాత రవితేజ, జేడీ చక్రవర్తి ఒకే సినిమాలో మరోసారి కలిసి కనిపించబోతున్నారు. అయితే ఈసారి మాత్రం అప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రవితేజ ఇప్పుడు టాలీవుడ్‌లో మాస్ మహారాజాగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోగా.. జేడీ చక్రవర్తి కీలక పాత్రలు, ప్రతినాయక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు.



# 'ది ఇండియా స్టోరీ'( జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!

కాజల్ అగర్వాల్ ప్రధానమైన పాత్రధారిగా రూపొందిన సినిమానే 'ది ఇండియా స్టోరీ'. కోర్టు లీగల్ డ్రామా నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. శ్రేయాస్ తల్పాడే కీలకమైన పాత్రను పోషించిన ఈ సినిమా, జులై 24వ తేదీన థియేటర్లకు వచ్చింది. చేతన్ డీకే దర్శకత్వం వహించిన ఈ సినిమా, సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోంది. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి తెలుగులోను అందుబాటులోకి వచ్చింది.యోగేశ్ పాటిల్ (శ్రేయాస్ తల్పాడే) ఒక ఆర్మీ ఆఫీసర్. అతని ఏడేళ్ల కూతురు పేరే 'పరి' ( త్రిష శ్రద్ధా). హ్యాపీగా జీవితం సాగిపోతుందని అతను అనుకుంటున్న సమయంలో, 'పరి' క్యాన్సర్ బారిన పడుతుంది. ఈ విషయం తెలియగానే అతను తన కూతురును బ్రతికించుకోవాలనే తాపత్రయంతో జాబ్ ను కూడా వదిలేసి వస్తాడు. తమ పూర్వీకులలో ఎవరికీ క్యాన్సర్ లేదని అతను డాక్టర్లతో చెబుతాడు. ఆహార పదార్థాలలో మోతాదుకు మించిన క్రిమి సంహారక మందులు వాడటం వలన, ఆ పాపకి క్యాన్సర్ వచ్చిందని డాక్టర్లు చెబుతారు. అప్పటి వరకూ యోగేశ్ సంపాదించిందంతా ధారపోసినా తన కూతురును బ్రతికించుకోలేక పోతాడు. తన మాదిరిగా ఇంకెవరూ బాధపడకూడదనే ఉద్దేశంతో, అతను ఒక నిర్ణయానికి వస్తాడు. క్రిమి సంహారక మందులు తయారు చేస్తున్న సంస్థలు .. వాటిని పంటల కోసం ఉపయోగిస్తున్న రైతులపై కేస్ పెట్టడం కోసం పోలీస్ స్టేషన్ కి వెళతాడు. తన కూతురు చనిపోలేదనీ .. అది హత్యతో సమానమని ఫిర్యాదు చేయడానికి ప్రయత్నిస్తాడు. అయినా అతని గోడును ఎవరూ పట్టించుకోరు. కోర్టులో కూడా అతనికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది.



సమాజంలో అతను ఒక నిస్సహాయుడైన తండ్రిగా నిలబడిపోతాడు. తన ఆవేదనను అర్థం చేసుకునేవారు కరువయ్యారని అనుకుంటాడు. అలాంటి పరిస్థితులలో అడ్వకేట్ 'అర్చన' అతనికి అండగా నిలుస్తుంది. ఆ కేస్ ను ముందుకు తీసుకెళ్లడానికి ఆమె సిద్ధమవుతుంది. ఈ క్రమంలో ఎలాంటి భయంకరమైన నిజాలు ఆమె అనుభవంలోకి వస్తాయి? వాటిని ఆమె ఎలా కోర్టు దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంది? అందుకోసం ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది? అనేది కథ.

## పుస్తక రూపంలో రమాప్రభ జీవిత కథ.. 'ఇదేనండి నా కథ' ఆవిష్కరణ

సీనియర్ నటి రమాప్రభ జీవిత కథ పుస్తక రూపంలో విడుదల

'రమాప్రభ.. ఇదేనండి నా కథ'



### పేరుతో పుస్తకం ఆవిష్కరణ

ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా మదనపల్లెలో కార్యక్ర 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాన్ని ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా ఆపిలు జింకల మోహనవల్లి, ఏడాది పాటు ఆమెను ఒప్పించి ఈ పుస్తకాన్ని ఒటారని, కానీ తన కథను మరొకరు రాయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రమాప్రభ అన్నారు. రమాప్రభ పుట్టినరోజున ఈ పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని రచయిత్రి మోహనవల్లి తెలిపారు.

# ప్యారిస్‌లో చీరకట్టుతో జాన్వీ..

## అందరి చూపు ఆ జ్యూయలరీ బ్లౌజ్‌పైనే!

ప్యారిస్‌లో జరిగిన గాలా ఈవెంట్‌లో ప్రత్యేక చీరకట్టులో జాన్వీ

'నేసిన గాలి'గా పేరుపొందిన బెంగాల్ మస్లిన్ చీర ధరించిన నటి

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ అబ్బురపరిచారు. ప్యారిస్‌లో జరిగిన ఓ గాలా ఈవెంట్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన చీరకట్టు ఇప్పుడు అంతర్జాతీయ ఫ్యాషన్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారతీయ హస్తకళకు ఆధునిక సొబగులు అద్దిన ఈ లుక్‌తో జాన్వీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమానికి జాన్వీ న్యూఢిల్లీకి చెందిన 'పంకజ్ ఎస్. హెరిటేజ్' లేబుల్ డిజైన్ చేసిన చీరను ఎంచుకున్నారు. సహజమైన ఐవరీ రంగులో ఉన్న ఈ చీరను చారిత్రక ప్రాధాన్యమున్న 460-కౌంట్ బెంగాల్ మస్లిన్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేశారు. మొఘలుల కాలంలో ఢాకా ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఈ వస్త్రాన్ని 'బాఫ్త్ హవా' (నేసిన గాలి) అని పిలిచేవారు. అంతటి సున్నితమైన చీరపై తెల్లటి చికంకారీ ఎంబ్రాయిడరీ అదనపు అందాన్ని తెచ్చిపెట్టింది.అయితే, ఈ చీరకట్టులో అసలైన హైలైట్ ఆమె ధరించిన బ్లౌజ్. ఈ బ్లౌజ్ స్లీవ్స్‌ను పోల్కీలు, గార్నెట్‌లు, పచ్చలతో దట్టంగా పొదిగారు. ఈ స్లీవ్స్ భుజాలపై నుంచి జాలువారుతున్న ఆభరణాల్లా కనిపించడంతో జాన్వీ మెడలో ఎలాంటి నెక్లెస్ ధరించకుండానే సంపూర్ణమైన లుక్‌ను సాధించారు. దీనికి తగ్గట్టుగా కోల్‌కతాకు చెందిన 'విర్రాయా జ్యూయలరీ' చెవిపోగులు, కఫ్‌లతో పాటు స్లీవ్స్‌కు మ్యాచింగ్ అయ్యేలా పచ్చలు పొదిగిన ఉంగరాన్ని ధరించారు.

మేకప్ ఆర్టిస్ట్ నోరా కౌర్కిస్ అందించిన సాఫ్ట్ గ్లామ్ మేకప్, స్లీక్ బన్ హెయిర్‌స్టైల్ ఈ లుక్‌ను మరింత ఉన్నతంగా నిలబెట్టాయి. మొత్తం మీద, జాన్వీ కపూర్ లుక్ భారతీయ వారసత్వ హస్తకళకు, ఆధునిక ఫ్యాషన్‌కు మధ్య అద్భుతమైన వారధిలా నిలిచిందని ఫ్యాషన్ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.



# ఏకంగా 15 నిమిషాలు ఊపిరి బిగబట్టిన బాలీవుడ్ నటుడు..

అనుకరిస్తే ప్రాణాలకే ముప్పు అంటున్న నిపుణులు

ముంబై ఈవెంట్‌లో 15 నిమిషాలు ఊపిరి బిగబట్టిన విద్యుత్ జమ్వాల్

హాలీవుడ్ చిత్రం 'స్ట్రీట్ ఫైటర్' ప్రమోషన్‌లో భాగంగా ఈ ప్రదర్శన

ఇది పతంజలి యోగ సూత్రాల్లోని ఒక టెక్నిక్ అని చెప్పిన నటుడు

సాధారణ ప్రజలు దీన్ని అనుకరించడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిక

శిక్షణ లేకుండా ప్రయత్నిస్తే ప్రాణాలకే ముప్పు తప్పదని నిపుణుల స్పష్టీకరణ

ప్రముఖ బాలీవుడ్ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు విద్యుత్ జమ్వాల్ ఓ అరుదైన, ప్రమాదకరమైన విన్యాసాన్ని ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ముంబైలో జరిగిన 'స్ట్రీట్ ఫైటర్' అనే తన హాలీవుడ్ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆయన సుమారు 15 నిమిషాల పాటు శ్వాసను బంధించి ధ్యాన ముద్రలో నిశ్చలంగా ఉన్నారు. తాను ఈ చిత్రంలో యోగా గురువు 'ధల్సిమ్' పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఆ పాత్రకు సంబంధించిన నైపుణ్యాన్ని చూపించేందుకే ఈ ప్రదర్శన ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యుత్ జమ్వాల్ మాట్లాడుతూ.. ఇది పతంజలి యోగ సూత్రాల నుంచి తాను నేర్చుకున్న ఒక పురాతన టెక్నిక్ అని తెలిపారు. శ్వాసను బిగబట్టినంత సేపు కళ్లు తెరిచే ఉంచగా, సమయం గడిచేకొద్దీ ఆయన కళ్ల నుంచి నీళ్లు రావడం కనిపించింది. జీవితంలో లక్ష్యాల కోసం నిరంతరం పరుగులు పెట్టకుండా, కాసేపు ఆగి నిదానించడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ యోగ పద్ధతిని తాను యువతకు కూడా నేర్పిస్తున్నట్లు విద్యుత్ పేర్కొన్నారు.



# తెలుగు సినిమా ఒక్కటే.. తెలంగాణ, ఆంధ్ర అని విడగొట్టొద్దు: నరేశ్

సినిమాలపై ప్రాంతీయ ముద్ర వేయడం ఫ్యాషన్‌గా మారిందని నరేశ్ విమర్శ

'గరివిడి లక్ష్మి' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు

మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఆదరించాలని ప్రేక్షకులకు పిలుపు

తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమాలను ప్రాంతాల వారీగా విభజించడం సరికాదని, ఉన్నది ఒకే ఒక్క తెలుగు సినిమా అని సీనియర్ నటుడు నరేశ్ అన్నారు. ఇటీవల తెలంగాణ సినిమా, రాయలసీమ సినిమా, ఉత్తరాంధ్ర సినిమా అంటూ ముద్రలు వేయడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయిందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన 'గరివిడి లక్ష్మి' బయోపిక్ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "పాటలకు, సంగీతానికి ఎలాగైతే సరిహద్దులు ఉండవో, సినిమాకు కూడా ఎలాంటి ప్రాంతీయ భేదాలు ఉండవు. ప్రేక్షకులు కొరియన్, మలయాళం, తమిళ సినిమాలను భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తున్నప్పుడు, మన సినిమాలను మనం ఎందుకు ప్రాంతాల వారీగా విడదీస్తున్నాం?" అని ప్రశ్నించారు. తమిళంలో వచ్చిన 'మణ్ వాసనై' (మట్టి వాసన) సినిమాను ఉదాహరిస్తూ... మట్టి వాసనకు ప్రాంతంతో సంబంధం లేదని, అది అందరినీ కలుపుతుందని అన్నారు. 'గరివిడి లక్ష్మి' కథ కూడా ప్రతి తెలుగు ప్రేక్షకుడిని కదిలిస్తుందని తెలిపారు.



# 'అందుకే మా రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచాం''..

ఆసక్తికర విషయాలను పంచుకున్న విజయ్-రష్మిక

రణబాలి ప్రమోషన్స్‌లో భాగంగా ఆసక్తికర విషయాలు వెల్లడించిన విజయ్-రష్మిక జంట

మొదట కోస్టార్స్‌గా.. ఆపై స్నేహంగా.. అది కాస్తా ప్రేమగా మారిందని వెల్లడి

తమ బంధం గురించి బయటి ప్రపంచానికి చెప్పాలని అనిపించలేదన్న విజయ్‌తమ ప్రేమ మరొకరి వినోదం కోసమో, గాసిప్ కోసమో కాదని రష్మిక వ్యాఖ్యజీవితంలో ప్రత్యేకమైన క్షణాలను తమతోనే ఉంచుకోవాలనుకున్నామని వివరణసెలబ్రిటీల ప్రేమకథల్లో ఏదో ఒక దశలో 'ఎప్పుడు ప్రేమలో పడ్డారు?', 'ఎవరు ముందుగా ప్రపోజ్ చేశారు?' అనే ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ విషయంలో మాత్రం ఈ ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పడం కాస్త కష్టమే. ఎందుకంటే.. తమ బంధానికి వాళ్లు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన తేదీ పెట్టుకోలేదు. ప్రేమను ప్రకటించుకోలేదు. ప్రపోజ్ కూడా చేసుకోలేదు. అయినా ఒకరితో ఒకరు ఉంటూ.. తమ బంధం ఎప్పుడు ప్రేమగా మారిందో తెలియకుండానే పెళ్లి వరకు వచ్చేశారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma